# <u>పత్రికా ప్రకటన</u>

**తేది: 09.10.2017**

# <u>విజయవాడ సిటీ  పోలీస్ ఆద్వర్యంలో హెల్మెట్ డ్రైవ్</u>

ది.09.10.2017 తేదిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్-1, శ్రీ క్రాంతీ రాణా టాటా ఐ.పి.ఎస్ గారి ఆద్వర్యంలో విజయవాడ నగరంలోని వివిద కూడళ్ళనందు ట్రాఫిక్ పోలీసు అదికారులు ఈరోజు ఉదయం 11.00 గంలల నుండి 01.00 గంటల వరకు మరియు సాయంత్రం 04.00 గంటల నుండి 06.00 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బందితో వాహనదారులపై హెల్మెట్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని 1) ఇందిరా గాంధీ మున్సిఫల్ స్టేడియం, 2) సీతమ్మవారి పాదాలు, 3) సితారా బస్‌టెర్మినల్, 4) సితారా సెంటర్, 5) అమరావతి కన్వెన్సన్ హాల్, 6) ఎనికేపాడు జంక్షన్, 7) ఫుడ్ జంక్షన్, 8) అలంకార్ జంక్షన్, 9) రమేష్ హాస్పిటల్ జంక్షన్, 10) వెటర్నరీ జంక్షన్, 11) కామయ్యతోపు సెంటర్‌ల వద్ద ఉదయం 11.00 గంటల నుండి 01.00 గంటలవరకు మరియు సాయంత్రం 04.00 గంటల నుండి 06.00 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బందితో వాహనదారులపై హెల్మెట్ డ్రైవ్‌ను నిర్వహించడం  జరిగింది.

ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా నడుపుతున్న **మొత్తం.1251** వాహనదారులను ఆపి చలానాలను విధించడం మరియు **82** వాహనాలను సీజ్‌చేయడం జరిగినది. ఈ క్రమంలో హెల్మెట్‌ను ధరించని వారికి ఎమ్.వి.యాక్ట్ ప్రకారం ఫైన్‌ను వేసి వారు మరలా హెల్మెట్‌ను తీసుకుని వచ్చిన తరువాతనే వారి వాహనాన్ని వారికి అప్పగించడం జరిగింది. అదేవిదంగా రెండవ సారికూడా హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేస్తు పట్టుబడితే వారి వాహనాలను సీజ్‌చేయబడుతాయని వారికి తెలియచేయడమైనది.

ఇందులో భాగంగా హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి హెల్మెట్ ధరించాలి అని హెల్మెట్ యొక్క ఆవశ్యకతను తెలియజేసినారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్‌ను ధరించుట వలన తమ ప్రాణాలు రక్షించు కోవచ్చునని మరియు రోడ్ నింబందనలను పాటించి తమ గమ్య స్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.డి.సి.పి శ్రీ టి.వి.నాగరాజు గారు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ టి.మురళీకృష్ణ గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు,  ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ ఎమ్.వెంకటేశ్వర్లు గారు, మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --